# అత్తగారి ఛాదస్తం

**-గుమ్మడాల శైలజ**

మనుషుల మనస్తత్వాలకుమల్లే వాతావరణాన్ని ఓ పట్టాన అంచనా వేయలేం. పెళపెళ్లాడే ఎండ... అంతలోనే మబ్బుపట్టే వాతావరణం. అప్పటిదాకా నిర్మలంగా వున్న వినీలాకాశాన్నంతా కమ్ముకున్న మబ్బు పట్టిన మేఘాలు అల్లనల్లన సాగిపోతూ మెల్లమెల్లగా ఆగిపోతూ అంతలో విడివడీ, మళ్లీ కలబడీ చకోరంలా ఎదురుచూసే ప్రకృతి కాంతను ఆట పట్టిస్తూ, కురవనా వద్దా అన్నట్లు చిటపటమంటూ మొదలైన వర్షం కాస్తా జడివానై జోరుగా కురిసి నెమ్మదిగా కాస్త తక్కువయింది.

చినుకులతో తలబడుతూ మబ్బుల మాటు నుండి తొంగి చూసే లేలేత సూర్య కిరణాలు... ఆకాశానికి ఆవలివైపుగా లేలేత సప్త వర్ణాలతో విరిసిన హరివిల్లు. మరోవైపు ఆకాశయానంలో బారులుగా సాగిపోతున్న విహంగాల సమూహాలు.

ఏపుగా పెరిగిన యూకలిప్టస్ కొమ్మల రెమ్మలు విహంగాలకు వీడ్కోలు చెబుతున్నట్లుగా మెలమెల్లగా వూగుతూ అంతలో ఆగుతూ ఓహ్... చేయి తిరిగిన చిత్రకారుడు చిత్రించిన రమణీయ దృశ్యంలా వుంది. ఈ అనంత విశ్వంలో పశు పక్ష్యాదులకున్న ప్రశాంతత మానవాళికెందుకుండదో! మానవీయ ప్రపంచమే సమస్యల సుడిగుండం. ఒకటి పరిష్కరించుకునేలోగా ఇంకోటి పునరావృతం. పరుగులు పెట్టే ఆలోచనలకు కళ్లెం వేస్తూ తలుపు తట్టిన చప్పుడయింది. వెళ్లి తీసేంతలో ధబధబమని ఇంకాస్త గట్టిగా తలుపు కొట్టిన చప్పుడు. పనిమనిషేమో అంత తొందరేమిటని తిడదామని తలుపు తీసా.

నాకన్నా కోపంగా పొగలూ, సెగలూ కక్కుతూ పక్క ఫ్లాట్ పిన్నిగారు అనసూయమ్మగారు "చూశారా మా కోడలు...!"

మళ్లీ కోడలి మీదేదో కంప్లైంట్... అవలీలగా అర్థం చేసుకున్నా.

"బొమ్మ సూత్తానికెళ్లింది" ఆయాసంతో రొప్పుతూ చెప్పింది.

"బొమ్మేంటీ? చూట్టానికెళ్లడమేమిటి? ముందు మీరు కూర్చోండి" ఫ్యాన్ వేస్తూ చెప్పాను.

అంత చల్లటి వాతావరణంలో కూడా చెమట్లు పట్టిన ఆవిడ్ని చూస్తే ఖచ్చితంగా బిపి పెరిగిందనిపించింది. గత పదేళ్లుగా ఒకే అపార్ట్‌మెంట్‌లో పక్క పక్క ఫ్లాట్స్‌లో వుంటూ సన్నిహితులుగా వుంటున్నాము. 'కూతురులాంటిదానివమ్మా' అంటూ అన్నీ మొరపెట్టుకుంటారీ పిన్నిగారు.

చిన్న వయసులోనే భర్తను పోగొట్టుకున్న అనసూయమ్మగారికి ఓ అమ్మాయి, ఓ అబ్బాయి. భర్త తాలూకు ఆస్తి, పెన్షన్‌తో పిల్లలిద్దరికీ మంచి చదువులే చెప్పించింది. కష్టసుఖాల్ని తల్లితో పంచుకుంటూ ఇద్దరూ మంచి ఉద్యోగాలే సంపాదించుకున్నారు. ఉన్నంతలో కూతురికి ఓ మంచి సంబంధం చూసి ఏడేళ్ల క్రితమే పెళ్లి చేసి పంపింది. అల్లుడిగారికి మంచి ఉద్యోగం, యోగ్యుడే. అంతవరకూ బానే వుంది. కానీ ఈవిడకు కాస్త చాదస్తమెక్కువ.

మూణ్ణెళ్లక్రితం కొడుక్కి పెళ్లి చేసినప్పటి నుంచీ అది ఇంకాస్త ఎక్కువయింది.

కోడలేదో మాయ చేసి మరులుగొల్పి తన కొడుకును తనకు కానీకుండా చేస్తుందేమోనని ఈవిడ అనుమానం. కొంచెం రిలాక్స్ అయ్యాక అసలు సంగతి ఆరా తీస్తే కొడుకూ కోడలూ ఇద్దరూ కలసి వినాయకుడ్ని చూడడానికి ఖైరతాబాద్ వెళ్లారుట. ఆవిడకు చెప్పేంత వయస్సు, అనుభవమూ నాకు లేకపోయినా ఆవిడ చాదస్త బాగా ముదిరిపోయినట్టనిపించింది.

కొత్తగా పెళ్లయిన పడుచు జంట. వాళ్ల ? దాలు వాళ్లకుంటాయి. వాళ్లకు ప్రైవసీ కల్పిం ల్సిన బాధ్యత పెద్దవాళ్ళుగా మనకుండాలిగా ప్రతీదీ పట్టించుకుని రాద్ధాంతం చేస్తే ఎలా?

కోడలి ప్రవర్తనతో ఈవిడ విసిగి ఇంతలా చేస్తుందంటానికి ఆ పిల్లేం మహా గడుగ్గాయేం కాదు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆ అమ్మాయి లౌక్యం తెలిసిన పిల్లే. బడబడ వాగే తత్వం కాదు, ఏం మాట్లాడినా ఆచితూచి వ్యవహరిస్తుంది.

సమయం చూసి ఓసారి వాళ్ల అత్తగారి విషయం కదిపితే కళ్లనీళ్ల పర్యంతమై అమ్మాయి చెప్పిన మాటలు విని నిర్ఘాంతపో యాను. అస్తమానం క్యాంపులకెళ్ళే వాళ్ల అబ్బాయి పెళ్లాంతో కలిసుండేది మహా అయిత నెలలో ఓ పదిహేను రోజులే.

ఒక్కోసారి అర్ధరాత్రిళ్ళు వీళ్ల బాత్రూమ్ తలుపు కొట్టి భోరుమని ఏడుస్తూ 'నీవొచ్చి న దగ్గరే పడుకోరా కన్నా' అంటూ శోకాలు పెడుతు ఇంట్లో ఎవరికీ మనశ్శాంతి లేకుండా చేస్తుందిట.

తల్లి బిపి పేషెంట్ అనీ వాళ్ళ అబ్బాయి సలహ మేరకు కూరల్లో ఉప్పు, కారం తగ్గించేస్తే 'ఏం చప్పిడి వంట'లని సాధింపు. కొంచెం ఎక్కు 'ఇలా ఉప్పూ కారాలు దట్టించిన తిండి తిని ? టపా కట్టేస్తే నీవు హాయిగా ఉందామనా?' పొంతన లేని మాటలు. చుట్టం చూపుగా వచ్చి వాళ్ల అన్నయ్య మనవడ్ని సరిగ్గా చూడడంలే రుసరుసలు. ఒక్కోటీ ఏకరువు పెడుతూ పోతు ఆ పిల్లను కాస్త ఓదార్చి ఏదో వయసు మీద అలా ప్రవర్తిస్తోందేమో! నీవే కాస్త ఓర్పుగా ఉం లని చెప్పి వచ్చేసాను.

ఒక కుటుంబ వ్యవస్థ సాఫీగా సాగిపోవాల ఎన్ని ఓర్పులు, ఎన్ని నిట్టూర్పులు... ఎ రాజీలు, మరెన్ని సర్దుబాట్లు. కేంద్ర బిందువు వ సడలనంతవరకూ ఇవన్నీ తమ పరిధిలో తామ టాయి. అదే పట్టు సడలిపోతే పైవన్నీ త దిక్కుకు తిలోదకాలే. ఓరోజు బట్టలు ఆరేయ నికి టెర్రస్ పైకెళ్లాను. ఉన్నట్టుండి ఓ గిన్నెతో ప్ర క్షమయ్యారు పిన్నిగారు "చూసారా మా కోడల అంటూ. 'పెరుగు తను దాచుకుని మజ్జిగతో మా సరిపెడుతుంది.'

ఈవిడ నస కాకపోతే మరీ చీప్‌గా బిపే చేస్తోందీ మధ్య. మాకు మజ్జిగొద్దు, పెరుగే కా లని అడిగి తినే హక్కు, అధికారమూ ఈవిడ లేదా? పెరుగుకన్నా మజ్జిగే శ్రేష్ఠమని అలా చే దేమో! నేను బట్టలన్నీ నీళ్లు పిండి దులిపి స్తుంటే ఆవిడ వున్నవి రెండూ, లేనివి నాలు కలిపి కోడలి మీద అక్కసంతా కక్కేసింది.

ఇప్పుడు నేనేమాత్రం వాళ్ల కోడలికి సపోర్ట్‌గా మాట్లాడినా ఆవిడ నరాలు తెగే కోపంతో వుంది. నన్ను టెర్రస్ పైనుండి తోసినా తోస్తుంది.

"పదండి క్రిందకెళ్లి మాట్లాడుకుందాం" అంటూ బయలుదేరాము.

"మీ అమ్మాయి పండక్కి వస్తుందని చెప్పారే. రెండురోజులేగా వుంది. ఇంకెప్పుడు వాళ్ళు వచ్చేది?" ఆవిడ మనసు డైవొర్ట్ చేసే ప్రయత్నంతో అడిగా.


"మరేనమ్మా. ఫోన్ కూడా చేశాము రమ్మని. ఇదిగో వస్తున్నాం, అదిగో వస్తున్నాం అంటూ ఇంతవరకూ జాడే లేదాయె"

"అమ్మమ్మ" అంటూ ఐదేళ్ల బుడతడు (వాళ్ల మనవడు) వాటేసుకున్నాడు.

"ఆరి భడవా... నూరేళ్ల ఆయుష్షు నీదికాదూ" మెటికలు విరిచింది.


పైన వాళ్ల అమ్మమ్మ షైరైపోయే టైంలో ఇక్కడ వీళ్ళు దిగినట్టున్నారు. వాళ్ల అమ్మాయిని గుమ్మంలోంచే పలకరించి మా ఫ్లాట్‌కి చ్చేసాను.

వారంరోజులు అమ్మాయి, మనవల సందడితో కాస్త ఉల్లాసంగా కనిపించారు అనసూయమ్మగారు.



తీరా రేపు వెళ్లిపోతారనగా దిగులుతో వున్న పిన్నిగారిని చూసి "పోనీ మీరూ కొన్నాళ్ళు మీ అమ్మాయి వాళ్ల ఊరు వెళ్లి రావచ్చుగా" సలహా ఇచ్చాను. వాళ్లమ్మాయి అభ్యర్థన కూడా అదే. కూతురు బతిమాలగా బతిమాలగా చివరకు వెళ్లడానికి ఒప్పుకున్నారు.

ప్రయాణం అంటే పిల్లలకు అటు రావడం, ఇటు వెళ్లడం, సరదాగా గడపడం మా మంచి హుషారే. కానీ తల్లులకే కొంచెం ప్రయాస.




# ఆనందం

ఆసియా కప్ క్రికెట్ కోసం మొన్నామధ్య ఎప్పుడో కొలంబో వెళ్ళిన ప్రియాంకాచోప్రా చాలా ఆనందంతో ఉంది. ఎందుకంటే ఆమె అక్కడికెళ్ళాక విడుదలైన చిత్రం ముజ్‌సె షాదీ కరోగీ హిట్ టాక్ రావడంతో ఆమె ఆనందానికి అంతే లేకుండా పోయింది. 'ఈ చిత్రం ఇంతటి విజయం సాధించడం నమ్మలేకున్నాను. నేనిక్కడ లేనప్పుడు ఇలా జరగడం నిజంగా థ్రిల్‌గా ఉంది. సినిమాల్లో స్పెషల్ పెర్‌ఫార్మెన్స్ కోసం ఇపుడు నేను కథక్ నేర్చుకుంటున్నాను' అంటోంది ప్రియాంకాచోప్రా.

వచ్చేరోజు సర్దుకుని రావడం, వెళ్లేరోజున సర్దుకుని వెళ్లడం... ఏదైతేనేం పిల్లలను అదమాయిస్తూ, గదమాయిస్తూ బస్సులో బయలుదేరాను. పిల్లలిద్దరూ హుషారుగా కబుర్లు చెప్పుకుంటున్నారు. తల్లీకూతుళ్ళు పిచ్చాపాటి కాసేపు మాట్లాడుకున్నాక కూతురు నెమ్మదిగా కునుకు తీయసాగింది.

అనసూయమ్మగారి ఆలోచనలు అటూ ఇటూ పరిగెడుతున్నాయి. చుట్టుపక్కలందరికీ ఆవిడ పెద్ద దిక్కూ, మంచి సలహాదారూను. ఒక్క కోడలి విషయంలోనే ఆవిడ అదో టైపు. తన కొడుకూ నాదే చాదస్తంలా కొట్టి పారేస్తాడుగానీ నంగనాచిలా దాని ప్రవర్తనలో అసలు తప్పులే అగుపించవు వాడికి. మనసులో బుసలు కొడుతూ హాయిగా నిద్రలోకి జారుకున్న కూతురి వంక చూసింది. 'ఇదో వెర్రి బాగుల్ది. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి సంపాదిస్తుంటే అల్లుడుగారేమో తల్లీ చెల్లిని చంకనేసుకున్నంతలా ఉంటాడు. అయినా ఇదేం పట్టించుకోదు. ఏమైనా చెప్పబోతే నవ్వి ఊరుకుంటుంది.

వస్తారనే కబురు ముందుగానే తెలియడంవల్ల వాళ్ల అత్తగారు వంటలవీ సిద్ధం చేసి వుంచింది. వియ్యపురాలిని ఆప్యాయంగా పలకరించింది. మనవల్ని ప్రేమగా దగ్గరకు తీసుకుంది. పిల్లల సందడి లేక బోసిపోయిన ఇంటికి కళొచ్చింది. అందరి స్నానాలయ్యాక అల్లుడుగారు ఆఫీసు నుండి వచ్చారు. కుశల ప్రశ్నలయ్యాక వియ్యపురాలు కొడుక్కీ, పిల్లలకు భోజనాలు వడ్డించింది. కొత్త స్థలం కావడం మూలాన అనసూయమ్మగారికి అట్టే నిద్ర పట్టలేదు. తెల్లవారాక ఎవరి డ్యూటీలకు వాళ్లు వెళ్లిపోయారు. అటు పల్లె, ఇటు పట్టణమూ కానీ ఆ ఊరి వాతావరణం అనసూయమ్మగారికి ఎంతో నచ్చింది. అదీ కాకుండా ఇంట్లో వాతావరణం మరీ నచ్చింది. తెల్లారి ఐదింటికి అంతా మేల్కొంటారు. వాళ్ల అత్తగారు స్నానం అదీ ముగించుకునే లోపల కోడలు అంట్ల గిన్నెలు టబ్‌లో వేసి వుంచి కిచెన్ శుభ్రం చేసి కూరలవీ తరిగి వంట సామాగ్రి సిద్ధం చేస్తుంది. అత్తగారు వచ్చి పాలు కాచి, డికాక్షన్ రెడీ చేసి వంట ముగించే లోపల కోడలు పిల్లలను రెడీ చేసి తానూ రెడీ అవుతుంది. ఈ లోపల వాళ్ల అత్తగారు టిఫిన్స్ టేబుల్ మీద వుంచి పిల్లలకూ, కొడుక్కి, కోడలికి భోజనాలు క్యారేజీల్లో సర్దేస్తుంది. స్కూల్ వ్యాన్ రాగానే పిల్లలూ, ఆ తరువాత కొడుకూ,




కోడలూ ఆఫీసుకు వెళ్లిపోతారు. అప్పుడు పని మనిషి వచ్చి ఇల్లు తుడిచి వాకిలి చిమ్మి, గిన్నెలు కడిగి, బట్టలుతికి వెళ్లిపోతుంది. అంతే పదింటికల్లా ఇల్లంతా నిశ్శబ్దం. స్కూల్ నుండి ముందుగా వచ్చేసే పిల్లల అవసరాలు తీర్చి, కొడుకూ కోడలు రాగానే ప్రతిరోజూ పిల్లలను గుడికో, పార్కుకి తీసుకెళ్లడం గమనించి కొడుక్కీ, కోడలికి ప్రైవసీ కల్పించి కాసేపు వాళ్లు రిలాక్స్ అవ్వాలనే వియ్యపురాలి ఉద్దేశ్యాన్ని అట్టే గ్రహించారు అనసూయమ్మగారు. కొత్తగా పెళ్లయిన కొడుక్కీ, కోడలికి నీవు కల్పించే ప్రైవసీ మాటేంటి? అంతరంగం సూటిగా ప్రశ్నించింది అనసూయమ్మగారిని.

జీతాలు రాగానే స్వంత ఖర్చులకు ఉంచమని అల్లుడుగారు తల్లికి కొంత డబ్బివ్వడం అనసూయమ్మగారి కంటబడింది. గౌరవ మర్యాదలు ఇచ్చి పుచ్చుకున్నప్పుడే ప్రేమలూ, వాత్సల్యాలూ పుట్టుకొస్తాయి. సాయంకాలాలూ తల్లీ కొడుకు కూర్చుని కాసేపు మనసారా మాట్లాడుకోవడం, ఆ మాటల్లో చెల్లి కబుర్లు, చెల్లి పిల్లల కబుర్లు అడిగి తెలుసుకుని కొడుకుని చూసి పొంగిపోయే తల్లి మనసుని చూసి నిట్టూర్చింది అనసూయమ్మ.

కొడుకు వెంట కోడలు బలాదూర్‌గా తిరుగుతోందని సాధిస్తూ వాళ్లకు కంట్లో నలుసుగా, పంటి కింద పలువు రాయిగా ఉండడమేగానీ కొడుక్కి పెళ్ళయిన తరువాత తాను ప్రేమా ఆప్యాయతా పంచిందెప్పుడు? సవ్యంగా సాగిపోయే కూతురి కాపురం చూసి చాలా తెలుసుకుంది అనసూయమ్మ. పాత కొత్తల సమన్వయంతో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగిపోయే సంసార నావ. మబ్బు పట్టిన మానవత్వం తేటతెల్లమయింది. ఇక్కడ జరిగే ప్రతి సంఘటనా అనసూయమ్మగారికో గుణపాఠం నేర్పింది. ఉన్నట్టుండి అనసూయమ్మగారికి ఇంటిమీద మనసు లాగింది. ఈలోగా కోడలికి ఒంట్లో నలతగా వుందనీ, వెంటనే బయలుదేరిరమ్మని ఊరినుండి కబురొచ్చింది. అంతే... ఆఘమేఘాలమీద ప్రయాణమై ఇంటికి వాలిపోయింది.

ఆవిడ వచ్చిన మరుసటిరోజు పలుకరిద్దామని వెళ్లానుకదా! ఆహా... అత్తాకోడళ్ల సాగసు చూడరమా. వేవిళ్లతో నీరసించిన కోడలికి సపర్యలు చేస్తూ, షడ్రసోపేతమైన భోజనాన్ని కొసరి కొసరి వడ్డిస్తూ అత్తగారు, చాలు చాలని గారాలు పోతూ కోడలూ... నా పలకరింపుతో ఇటు వైపు తిరిగిన అత్తగారి ముఖంలో పశ్చాత్తాపం కోడలి కళ్లలో తృప్తి... నాక్కావలసింది ఇదే.

హమ్మయ్య... ఇకమీదట 'చూసారా కోడలు'లాంటి అనసూయమ్మగారి కంప్లైంట్స్ నుండి విముక్తి కలిగింది. మనసులోనే నవ్వుకున్నాను.